


# బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ - జిల్లా మహిళా సాధికారత కేంద్రం (డి ఎచ్ ఈ డబ్ల్యు) ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో బాల్య వివాహాలకు సంబంధించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్,జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను , ట్రైనింగ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్ విడుదల చేశారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
మంగళవారం 26 ఆగస్టు 2025
పేజీలు : 10

# స్థానిక ఎన్నికలకు బిజెపి శ్రేణులు సిద్ధం



వనపర్తి మండలం చందాపూర్ గ్రామంలో రాబోయే స్థానిక ఎన్నికల దృష్ట్యా బిజెపి శ్రేణులను ఎన్నికలకు సన్నద్ధం చేయడంలో భాగంగా సోమవారం గ్రామ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగిసి రెండేళ్లు కావస్తున్నా కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక ఎన్నికలకు వెళ్లే దమ్ము ధైర్యం లేదని అమలుకు సాధ్యం కానీ 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేస్తామని ఎన్నికల్లో గెలిచారని

## ఆశా వర్కర్లకు ఫిక్స్డ్

# వేతనం ప్రకటించాలి

- ఆశ వర్కర్లను వెట్టిచాకిరిని చేయించరాదు
- సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం
- ఆశ వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి విజయలక్ష్మి



# కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవోల్యూషన్ ఆధ్వర్యంలో నర్వ ఉన్నత పాఠశాలలో మెడిసినల్ గార్డెన్ ప్రారంభం





**నర్వ ఆగస్టు25(ప్రజాజ్యోతి )** నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రా లో భాగంగా సోమవారం ఏర్పాటు చేసిన మెడిసినల్ గార్డెన్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్, కంపోస్ట్ పిట్ లను మండల విద్యాధికారి శ్రీ బి రామ్ రెడ్డి గారిలి చేతుల మీదుగా ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ గారు ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలో పాఠశాల నిధులతో పాఠశాల ప్రాంగణంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేశారు. ఈ కిచెన్ గార్డెన్ నిర్వహణను సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులే చూసుకునేలా ఏర్పాట్లు చేశారు ఇంతమంచి కార్యక్రమం నిర్వహిస్తున్న విధానాన్ని చూసి కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ వారు 25 రకాల ఔషద మొక్కలను పంపిణీ చేసి మెడిసినల్ గార్డెన్ ఏర్పాటు చేయటంతో పాటు వాటర్ హార్వెస్టింగ్ పిట్, కంపోస్ట్ పిట్‌లి లను ఏర్పాటు చేశారు,ఇందులో భాగంగా ఎర్త్ లీడర్స్ గా ఉన్న విద్యార్థులు మెడిసినల్ ప్లాంట్స్ గురించి అతిథులకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సి జి ఆర్ చైర్మన్ శ్రీమతి కె లీలా లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ రోజురోజుకి ఎన్నో రకాల కాలుష్య కారకాలతో కలుషితం అవుతున్న పర్యావరణాన్ని కాపాడుకోవటం కోసం మనమందరం మొక్కలు నాటడం, వాటిని సంరక్షించటం చేయాలనే ఉద్దేశ్యముతో సి జి ఆర్ వారు ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు చెప్పారు. ఇంతమంచి కార్యక్రమం చేసేందుకు అవకాశం కల్పించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఇది ఏ ఒక్కరి సొంత కార్యక్రమం లాగా అనుకోకుండా ప్రతి ఒక్కరూ భవిష్యత్ తరాలకు అందిస్తున్న వారసత్వంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీ బి. రాంరెడ్డి గారు,పి. మధుసూదన్ గారు, సి జి ఆర్ చైర్మన్ . లీలా లక్ష్మారెడ్డి గారు, శేఖర్ గారు ఉపాధ్యాయులు మన్యం,మల్లేష్, ప్రకాష్, శ్రీశైలం, రాజు, శ్రీనివాసులు, మురళి ప్రసాద్, అబ్దుల్ సలీం, సురేష్, విజయలక్ష్మి,స్నేహ, స్వరూప మరియు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు, ఇదేవిధంగా నర్వ లోని సూర్య విద్యా మందిర్ పాఠశాలలో కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టి ఆ పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ శెట్టి ఆధ్వర్యంలో ఔషధ మొక్కలను విద్యార్థులతో నాటించారు ఈ కార్యక్రమాలలో 35 అధికారులందరూ పాల్గొని పాఠశాల అధ్యాపకులను యజమాన్యాన్ని అభినందించారు

## పందిరిని తొలగించే యత్నంలో విద్యుత్ షాక్ ఒకరు మృతి

**సికింద్రాబాద్ :** శుభకార్యం కోసం వేసిన పందిరిని తొలగిస్తున్న క్రమంలో విద్యుతఘాతానికి గురై ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన తిరుమలగిరి పిఎస్ పరిధిలోని సరస్వతి నగర్ లో చోటుచేసుకుంది. విద్యుత్ షాక్ తో ఒక వ్యక్తి మృతి చెందగా..మరో ముగ్గురికి గాయాలయ్యాయి. విద్యుతఘాదానికి గురైన వీడియోలు సీసీ కెమెరాలు నమోదయ్యాయి.రిసాలా బజారుకు చెందిన విజయ్ విష్ణు లక్కీ అనే ముగ్గురు వ్యక్తులు దీపక్ అనే వ్యక్తి వద్ద జీవనోపాధి కోసం టెంట్ హౌస్ వద్ద విధులు నిర్వహిస్తున్నారు. సరస్వతి నగర్ లో శుభకార్యం నిమిత్తం వేసిన టెంట్ తీస్తున్న క్రమంలో విద్యుతఘాతంతో విజయ్ అనే వ్యక్తి మృతి చెందగా..లక్కీ,విష్ణులకు గాయాలు అయ్యాయి. టెంట్ హౌస్ యజమాని దీపక్ ఆదేశాల మేరకు నిచ్చెన వేసుకుని టెంట్ తొలగిస్తున్న క్రమంలో టెంట్ హౌస్ ఇనుప రాడ్ కు విద్యుత్ తీగలు తగలడంతో ఒక్కసారిగా విద్యుతఘాతం జరిగింది. నిచ్చెన పైన ఉన్న విజయ్ కి తీవ్రగాయాలు కాగా నిచ్చెన పట్టుకొని ఉన్న విష్ణు,లక్కీలకు గాయాలు కావడంతో స్థానికులు వెంటనే అంబులెన్స్ సమాచారం అందించారు. హుటాహుటిన వారిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ విజయం మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్న తిరుమలగిరి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి సొల్లు పురాణం మాట్లాడారు

**ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ విమర్శ**

**హైదరాబాద్ :** ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి సొల్లు పురాణం మాట్లాడారని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ విమర్శించారు. సోమవారం బీఆర్ఎస్ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అంటే అందరికి ఆత్మీయత ఎక్కువ. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్వాసా దోషాలతో రేవంత్ రెడ్డి లైన్‌లో నడుస్తున్నారన్నారు. అప్పులపై స్పీకర్ అబద్దాలు చెప్పారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన రూ. 3 లక్షల 50 వేల 520 కోట్లు అని పార్లమెంటులో కేంద్రమంత్రి అన్నారు. రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి దింపి స్పీకర్ ప్రసాద్ కుమార్ సీఎం కావాలన్నారు.ర్లమెంట్‌లో రఘునందన్ రావు అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి అప్పులపై సమాధానం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ కోసం యాదయ్య, శ్రీకాంతాచారి ఆత్మబలిదానాలు చేసుకుంటే రేవంత్ మాత్రం చంద్రబాబు నాయుడు సంకలో ఉన్నారని ఎద్దేవా చేశారు. నేను కుమార్‌ను ఓయూ వైస్ ఛాన్సలర్ ను చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. దీంతో రేవంత్ రెడ్డి ఫ్యూడలిజం, భూస్వామ్య మనస్తత్వం బయటపడిందన్నారు. ఓయూలో కాళేశ్వరం గురించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు . జీవో 29 పేరు మీద రేవంత్ రెడ్డి విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించారు.

## జూనియర్ కళాశాల సమస్యలను పరిష్కరించాలి

-ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి



**నాగర్ కర్నూల్:25 ఆగస్ట్ ప్రజా జ్యోతి** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాగర్ కర్నూల్ శాఖ ఆధ్వర్యంలో పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలను పరిష్కరించాలని సోమవారం కలెక్టరేట్ ప్రజా వాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ ఖేలో భారత్ జిల్లా కన్వీనర్ రమేష్ మాట్లాడుతూ పెద్ద కొత్తపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు స్వంత భవనం లేదని,ప్రభుత్వ పాఠశాల భవనంలోనే జూనియర్ కళాశాల నడుపుతున్నారని,విద్యార్థులకు త్రాగు నీరు,బాలికలకు మరుగు దొడ్లు లేవని,నాన్ టీచింగ్ స్టాఫ్ లేరని,కళాశాలలో ల్యాబ్స్ లేవని, క్లాస్ రూమ్స్ సరిగా లేవని,క్లాస్ రూంలో బోర్డ్స్ లేవని విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం బుక్స్ ఇంకా రాలేదని,కళాశాలకు రోడ్డు సరిగ్గా లేదని కాకుండా ఇంకాఎన్నో సమస్యలు ఉన్నాయని సమస్యలను వెంటనే సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరించాలని కోరారు. కార్యవర్గ సభ్యులు బంగారు బాబు,శంతన్,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్ కుమార్,కళాశాల అధ్యక్షులు శివ,భాను,ప్రసాద్,మల్లేష్ యాదవ్, విద్యార్థులు ఉన్నారు.

## ఇటిక్యాల మండలంలో పులి సంచారం

**చుట్టుపక్కల గ్రామ ప్రజలు జాగ్రత్తగా ఉండాలి**

**ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మన్యమయ్య హెచ్చరిక**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 25:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ ఇటిక్యాల మండల పరిసరాలలో పులిసంచారం,చుట్టుపక్క గ్రామ ప్రజలు జాగ్రత్తగా ఉండాలి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మన్యమయ్య హెచ్చరిక పులిసంచరిస్తున్నట్టు నమ్మదగిన సమాచారం మేరకు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పులి తిరిగిన ప్రాంతాల్లోకి వచ్చి పరిశీలించడం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పులి అనడానికి నమ్మదగిన అనావాళ్ళు ఏమి కనిపించలేదు కాబట్టి చూసిన వాళు మాత్రమే ఉంది అని చెప్తున్నారు కావున పోలల్లో పనికి వెళ్లే రైతులు మరియు అటుగా సంచరించే బాటసారులు అప్రమత్తంగా ఉండాలని పులి ఎక్కడైనా కనిపించినచో ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ఇటిక్యాల పరిసర గ్రామాలు అయిన ఉదందపురం,షాబాద్, చాగాపురం ,పెద్దదిన్నె, బట్లదిన్నె ఇటిక్యాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు చెబుతున్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత:

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు25:** బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ – జిల్లా మహిళా సాధికారత కేంద్రం (డి ఎచ్ ఈ డబ్ల్యు) ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో బాల్య వివాహాలకు సంబంధించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను , ట్రైనింగ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్ విడుదల చేశారు. బాలికలను రక్షిద్దాం–బాలికలను చదివిద్దాం అనే నినాదంతో బాలికా విద్యపై ప్రత్యేక శ్రద్ధ, లింగ సమానత్వం ,బాల్య వివాహాల నిర్మూలనకు బాధ్యతాయుతంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)




శ్రీను , ట్రైనింగ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు శ్రీలత, కరిష్మ, సాయి, నర్సింహులు, అనిత, నరసింహ, లక్ష్మికాంత్ మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లో మట్టి గణపతుల పంపిణీ

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు25:** నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లో వినాయక చవితి వేడుకను పురస్కరించుకుని సోమవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రజలకు, అధికారులకు, ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను కాలుష్య నియంత్రణ మండలి ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలన్నారు. . ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్. శ్రీను, పి. భాస్కర్



రెడ్డి అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ సైంటిస్ట్ బోర్డు ఆఫీస్ హైదరాబాద్ వారు మరియు వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు బిజెపి శ్రేణులు సిద్ధం

– బిజెపి నాయకులు సబిరెడ్డి వెంకటరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి పెద్దిరాజు

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** వనపర్తి మండలం చందాపూర్ గ్రామంలో రాబోయే స్థానిక ఎన్నికల దృష్ట్యా బిజెపి శ్రేణులను ఎన్నికలకు సన్నద్ధం చేయడంలో భాగంగా సోమవారం గ్రామ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగిసి రెండేళ్లు కావస్తున్నా కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక ఎన్నికలకు వెళ్లే దమ్ము ధైర్యం లేదని అమలుకు సాధ్యం కానీ 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేస్తామని ఎన్నికల్లో గెలిచారని గద్దెనెక్కాక అమలులో మాత్రం పూర్తిగా వైఫల్యం చెందారని తీవ్రంగా విమర్శించారు. ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించి ఎన్నికలకు వెళ్లాల్సిందేనని కమిటీల పేరుతో కాలయాపన చేసి మోసం చేస్తే బీసీ సమాజం కాంగ్రెస్ పార్టీని బొంద పెడుతుందని హెచ్చరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు మాట్లాడుతూ స్థానిక సంస్థలకు పాలకవర్గాలు లేకపోవడంతో రెండేళ్లుగా కేంద్ర ప్రభుత్వ నిధులు ఆగిపోయి గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ కార్మికులకు జీతాలు ట్రాక్టర్లకు ఈఎంఐలు డీజీలు కు నిధులు లేక కార్యదర్శులు సతమతమవుతున్నారని తెలిపారు. రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన గడువులోగా నోటిఫికేషన్ వస్తే బిజెపి శ్రేణుల అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉన్నాయని అందులో భాగంగానే చందాపూర్ గ్రామంలో వార్డు సభ్యులు సర్పంచి ఎంపీటీసీ పోటీకీ ఒక్కొక్క



స్థానానికి రిజర్వేషన్ ప్రకారం స్త్రీలు పురుషులు కలిపి ఐదుగురు పేర్లు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గ్రామ పార్టీ నాయకులు మోడీ సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరిస్తూ అన్ని సామాజిక వర్గ వర్గాల నాయకులను సమన్వయం చేసుకొని వార్డు సభ్యులు సర్పంచ్ లేదా ఎంపీటీసీ గెలిచే వరకు గ్రామాలు విడిచి బయటకు వెళ్ళొద్దని సూచించారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు మండల అధ్యక్షులు సంద వెంకటేష్ జిల్లా కౌన్సిల్ సభ్యులు పోలేమోని బాలరాజు ప్రధాన కార్యదర్శి చిన్న నరసింహ కార్యదర్శి సంపత్ గ్రామ నాయకులు రాఘవేందర్ రాజశేఖర్ రామకృష్ణ హరినాథ్ రెడ్డి ఎల్ల స్వామి బూత్ అధ్యక్షులు డాకేష్ సతీష్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ చిత్ర గుర్తింపు ద్వారా సామాజిక పింఛన్లు



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లాలో గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ఇచ్చే సామాజిక పింఛన్లు ఇక నుండి ముఖ చిత్ర గుర్తింపు ద్వారా ఇవ్వనున్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తన ఛాంబర్ లో గ్రామీణాభివృద్ధి శాఖ అధికారుల ద్వారా పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బందికి ముఖ చిత్ర గుర్తింపుకు 74 సెల్ ఫోన్లను కలెక్టర్ తన చేతుల మీదుగా అందజేశారు. వనపర్తి జిల్లాలో వృద్ధాప్య, ఒంటరి మహిళలకు, చేనేత తదితర సామాజిక పింఛన్లు మొత్తం 71 వేల పైచిలుకు మంది లబ్ధిదారులు పింఛన్లు తీసుకుంటుండగా దాదాపు సగం మందికి ప్రతి నెల నేరుగా తమ బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుండగా మిగిలిన దాదాపు 32 వేల మంది పింఛనుదారులకు165 గ్రామ పంచాయతీల్లో పోస్టాఫీసులలో పింఛను ఇస్తున్నారు. ఈ 165 గ్రామ పంచాయతీల్లో కొంత మంది పింఛనుదారులకు ఆధార్ కార్డు ప్రకారం వెలి ముద్రల గుర్తింపు జరగక ఇబ్బందులు పడుతున్నారు. ఇక నుండి సెల్ ఫోన్ లో ప్రత్యేక యాప్ డౌన్లోడ్ చేసుకొని ముఖ చిత్ర గుర్తింపు ద్వారా పింఛన్లు అందజేయనున్నారు. ఇక నుండి వెలి ముద్రల గుర్తింపు ఇబ్బంది లేకుండా ముఖ చిత్రం గుర్తింపు ద్వారా పోస్టాఫీసుల్లో పింఛన్లు ఇవ్వనున్నారు. దీనికోసం సోమవారం పోస్టాఫీస్ అధికారికి 74 ముఖ చిత్ర గుర్తింపు చేసే సెల్ ఫోన్లను కలెక్టర్ అందజేశారు. గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయం నుండి ప్రభాకర్, పోస్టాఫీస్ సిబ్బంది ఉన్నారు.

## నారాయణపేట జిల్లా ప్రజావాణికి 40 ఫిర్యాదులు



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు25:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో మరియు జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 40 దరఖాస్తులు ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్ మరియు అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్ శ్రీను ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్ ను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంతో ప్రజా సమస్యల సత్వర పరిష్కారం

**జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్**

**ప్రజావాణికి 72 దరఖాస్తుల స్వీకరణ**

**గద్వాల ఆగస్టు 24(ప్రజా జ్యోతి ప్రతినిధి):**ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 72 మంది తమ సమస్యల పరిష్కరం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి అనంతరం చేనేత పెన్షన్లు మరింత పారదర్శకంగా, సులభంగా లబ్ధిదారులకు అందించే విధంగా పోస్టల్ శాఖ ద్వారా ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీని అమలు చేస్తూ,సోమవారం బ్రాంచ్ పోస్టుమాస్టర్లు,సబ్ పోస్టుమాస్టర్ల 84 మందికి బయోమెట్రిక్



పరికరాలు,స్మార్ట్‌ఫోన్లు కలెక్టర్ అందజేశారు.ప్రతి అర్హులైన లబ్దిదారుడికి ఎలాంటి అవాంతరాలు లేకుండా చేనేత పెన్షన్ అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు,వివిధ శాఖల జిల్లా అధికారులు, పోస్ట్ ఆఫీస్ అసిస్టెంట్ సూపరిండెంట్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి :

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**– ప్రజావాణికి 86 ఫిర్యాదులు**

**మహబూబ్ నగర్ ఆగస్టు 25 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 86 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని ఆదేశించారు. బేకరి లో శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు సర్టిఫికెట్ లు ప్రదానం చేసిన కలెక్టర్ ఈ సందర్భంగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం, హాస్పిటల్ మేనేజ్మెంట్ ద్వారా స్వయం సహాయక మహిళలు బేకరి లో నాలుగు రోజులు శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ లను కలెక్టర్ అందజేశారు. ఈ శిక్షణ లో బేకరి వస్తువులు బిస్కెట్ లు, కేకులు తదితర 16 రకాల వాటిలో శిక్షణ పొందారు. ఈ సందర్భంగా వారు తయారు చేసిన కేక్ ను కలెక్టర్ కట్ చేసి అధికారులకు అందించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు చిన్న షాపులు, వ్యాపారాలు చేసే వారు బేకరి




తయారీ లో పొందిన శిక్షణ తమకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. చేయూత పెన్షన్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లు ఫేషియల్ రికగ్నిషన్ అప్ ద్వారా పంపిణీ చేస్తున్నారు. ఫోన్ ద్వారా అప్ లో క్యాప్చర్ చేసేందుకు ప్రభుత్వం ద్వారా సమకూర్చిన శాంసంగ్ మొబైల్ ఫోన్ లు 167, ఫింగర్ క్యాప్చర్ మంత్ర డివైస్ లు కలెక్టర్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లకు అంద చేశారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జడ్ పి సి.ఈ.ఓ వెంకట రెడ్డి, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, ఆర్.డి. ఓ నవీన్,నగరపాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, అదనపు పి.డి.శారద, డి.పి.ఏం. రాము తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు కుటుంబానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆర్థిక సహాయం

**పెబ్బేరు ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని బునియాదిపురం గ్రామనికి చెందిన మారమోని కృష్ణయ్య కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ ఎమ్మెల్యే మేఘరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తన వంతుగా 5,000 రూపాయలు మెగా రెడ్డి చేయూత కింద ఆర్థిక సహాయం ప్రకటించగా పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ 5000 రూపాయలు అందించడం జరిగింది , ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజగొని కృష్ణయ్య గౌడ్, కాంగ్రెస్ సీనియర్



నాయకులు కోరే నరేందర్, డీలర్ ఎల్లస్వామి ,శ్యామ్,రామకృష్ణ గుడిసె , గుడిసె చందు , గుమ్మడి అంజన్న, ఎండీ శాలు, మారమోని శ్రీను తదితరులు పాల్గొన్నారు

# తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్సకై ఎల్ఓసి అందజేసిన మంత్రి



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** ప్రమాదవశాత్తు కానీ తీవ్ర అనారోగ్యంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధితులకు పేదలకు సీఎం సహాయనిధి ఒక వరం లాంటిదని తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి, క్రీడలు,యువజన సేవలు మరియు మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని మారుతి నగర్ కాలనీకి చెందిన ప్యాట రామకృష్ణ అనే యువకుడు రోజువారీగా బైక్ పై పనికి వెళ్తుండగా 167 జాతీయ రహదారిపై ప్రమాదవశాత్తు బైకు అదుపుతప్పి కింద పడటంతో రామకృష్ణ కు తీవ్ర గాయాలు కాగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్స కొరకు సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా బాధితునికి మంజూరైన రెండు లక్షల ఎల్ఓసిని మంత్రి వాకిటి శ్రీహరి అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్టీలకతీతంగా కేవలం అర్హతే ప్రామాణికంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బాధితుడి కుటుంబ సభ్యులు బోయ వెంకటేష్,కట్ట వెంకటేష్ టీవీ9 వెంకటేష్,గుంతల శివకుమార్ నరసింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత



**ధన్వాడ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** సోమవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో కొండాపూర్ గ్రామం ప్రాథమిక పాఠశాల చౌరస్తా దగ్గర 12 యు సి 4986 నెంబర్ గల టిప్పర్ అడ్డు రాగా ధన్వాడ పోలీస్ సిబ్బంది అట్టి టిప్పర్ ని ఆపి తనిఖీ చేయగా ఇసుకతో నింపబడి ఉన్న కారణంగా అట్టి టిప్పర్ డ్రైవర్ ను ఇసుకను తరలించడానికి ఏమైనా ప్రభుత్వ అనుమతి పత్రాలు ఉన్నాయా అని అడగగా,అతని దగ్గర ఎలాంటి అనుమతి పత్రాలు లేవు అని తెలిపినాడు ఇట్టి ఇసుకను కోయిలకొండ వాగు నుంచి అక్రమంగా నింపుకొని ఎక్కువ ధరకు ధన్వాడ మండల పరిధిలో అమ్ముటకు ఇసుకను తరలిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ధన్వాడ పోలీసులు ఇసుక టిప్పర్ ను పోలీస్ స్టేషన్ కు టిప్పర్ ఓనర్ పై కేసు నమోదు చేయడం జరిగింది అని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. ధన్వాడ మండల పరిధిలో ఇలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతదని ఎస్ఐ హెచ్చరించారు.

# జూనియర్ కళాశాల సమస్యలపై విద్యార్థులు ధర్నా

-జూనియర్ కళాశాల సమస్యల పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం: ఏబీవీపీ




**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** జూనియర్ కళాశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని జూనియర్ కళాశాల చతులావస్థకు చేరడంతో పాటు వర్షాలు పడితే చాలు కళాశాల ప్రాంగణం మొత్తం నీటి కుంటల మారుతుందని కళాశాల పైకప్పులు ఎప్పుడు ఎవరిపై పడుతుందో అన్న భయంతో విద్యార్థులు కళాశాలకు కూడా రావడం లేదని ఇట్టి సమస్యలపై పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా అధికారులు ఎలాంటి చలనం లేదని తక్షణమే జూనియర్ కళాశాల సంవత్సరంలో పరిష్కరించాలంటూ ఏబీవీపీ ఆధ్వర్యంలో పట్టణంలోని స్వామి వివేకానంద చౌరస్తాలో 167 జాతీయ రహదారిపై విద్యార్థిని విద్యార్థులతో కలిసి ఏబీవీపీ నాయకులు పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల నుండి స్థానిక స్వామి వివేకానంద చౌరస్తా వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించి సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న జూనియర్ కళాశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ జాతీయ రహదారిపై బైఠాయించి విద్యార్థులు నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ శిధిలావస్థలో ఉన్న జూనియర్ కళాశాల భవనాన్ని వెంటనే మరమత్తులు చేపట్టి త్వరగా నూతన భవనం నిర్మించాలన్నారు. అలాగే టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందిని కొరత తీర్చి అధునాతన ల్యాబ్ రూమ్స్ అందుబాటులోకి తేవాలని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నూతన భవనాన్ని కళాశాల మైదానంలోనే నిర్మించి ప్రహరీ గోడ ఏర్పాటు కళాశాల స్థలాన్నీ పరిరక్షించాలని లేని యెడల విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి

-అగ్ని ప్రమాద నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

-24 గంటలు వాలంటీర్లు అందుబాటులో ఉండాలి

-ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహించాలి

-జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్




**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 25 ప్రజా జ్యోతి** జిల్లా వ్యాప్తంగా గణేష్ మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు.ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుంటే,ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తులను పరిశీలించి పోలీసులు అనుమతులు జారీ చేస్తారని ఎస్పీ అన్నారు.అదేవిదంగా మండపం వద్ద అగ్ని ప్రమాదాలను నివారించడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండపాన్ని అగ్నితో కూడిన పనులు చేయరాదని, మండపం వద్ద ఎలాంటి మండే పదార్థాలను నిల్వ చేయరాదని, మండపాలవద్ద 24 గంటలూ కనీసం ఇద్దరు వాలంటీర్లు అందుబాటులో ఉండాలని,గణేష్ మండపాలను మద్యపానీయాలు,జూదం లేదా ఇతర చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకోసం ఉపయోగించరాదని.మండపం లోపల నూనె, హారతితో దీపాలు వెలిగించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని,చుట్టుపక్కల వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా,ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించాలని ఎస్పీ తెలిపారు.

# నేడు దేవరకద్రలో బోధనాభ్యసన మేళా..

**దేవరకద్ర ఆగస్టు 25 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్యా శాఖ ఆదేశాల మేరకు మండల విద్యా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 26న స్థానిక శ్రీనివాస గార్డెన్ లో మండల స్థాయి బోధనభ్యాసన సామాగ్రి మేళా ( టి ఎల్ యం) ను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి పి.బలరాం, దేవరకద్ర , కోయిల్ సాగర్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ యం లు కె.నాగేంద్రమ్మ, రమేశ్ కుమార్ లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళ వారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే టి ఎల్ యం ప్రదర్శనకు మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి . కె .అరుణ, దేవరకద్ర ఎమ్మెల్యే జి . మధుసూదన్ రెడ్డి, జిల్లా విద్యాశాధికారి ఎ.ప్రవీణ్ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజ రావుతారని వారు తెలిపారు. అయితే ఈ మేళా లో మండల పరిధిలోని 30 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం లకు సంబంధించి తయారు చేసిన బోధన ఉపకరణాలను ప్రదర్శిస్తారని వివరించారు. ప్రతి సబ్జెక్టు నుంచి మూడు ఉత్తమ బోధనోపకరణాల వంతున మొత్తం నాలుగు సబ్జెక్టులకు 12 బోధనోపకరణాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయి లో పది బోధనోపకరణా లను జిల్లా స్థాయి మేళా కు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలో ప్రతి పాఠశాల నుంచి విధిగా సబ్జెక్ట్ ఒకటి వంతున నాలుగు బోధనోపకరణాలను ప్రదర్శించాలని కోరారు. ఆయా పాఠశాలల హెచ్ యం లు, ఉపాధ్యాయులు సకాలంలో మేళా కు హాజరై విజయ వంతం చేయాలని కోరారు.

## ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను కళాశాల విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. 2025 - 26 మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండవ,మూడవ సంవత్సరం విద్యార్థులు ఘనంగా ఆహ్వానం పలుకుతూ కళాశాల గురించి వివరిస్తూ కళాశాల అందిస్తున్న సదుపాయాలను అధ్యాపక బృందం పనితీరును కొనియాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్, అధ్యాపకులు తిరుపతి హరిచంద్ర, తిరుపతి, నర్సోజి, జాంగీర్,రమేష్ గౌడ్, మహేష్, బాలరాజ్, లింగప్ప, లక్ష్మి కాంత్ రెడ్డి, సులోచన, రాజేశ్వరి, నాగేంద్రమ్మ, ప్రదీప్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయిలో సమస్యలపై పోరాడుతాం

**జనసేన పార్టీ వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు**



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** జనసేన పార్టీని వనపర్తి నియోజకవర్గంలో గ్రామస్థాయిలో బలోపేతం చేయడానికి జన సైనికులు, నాయకులు సిద్ధం కావాలని జనసేన పార్టీ నియోజవర్గస్థాయి సమావేశంలో వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు పిలుపునిచ్చారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ హాల్లో నియోజకవర్గ స్థాయి మండలాధ్యక్షులతో జనసేన పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు నిర్వహించారు. ఈ సందర్భంగా ముకుంద నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో మండల నాయకులు అందరూ గ్రామ స్థాయిలో పార్టీ శ్రేణులను ముందువుంచి స్థానిక సమస్యలపై గళం ఎత్తాలని, గ్రామాల్లోని ప్రజల దృష్టిలో జనసేన బలంగా నిలిచే ప్రయత్నం ఇకనుంచి మరింత శ్రమపడి నియోజకవర్గ మండల నాయకులు పార్టీ పటిష్టతకు కృషి చేయాలని పేర్కొన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో జనసేన పార్టీకి ఒక ప్రత్యేక గుర్తింపు పొందే విధంగా ప్రణాళిక సిద్ధంగా ఉందని జన సైనికుల ఓటు బ్యాంకు స్థానిక ఎన్నికల్లో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు, వనపర్తి మండల అధ్యక్షుడు మచ్చ ఉత్తేజ్, పట్టణ అధ్యక్షులు సురేష్ యాదవ్, పెద్దమందడి అధ్యక్షులు మద్దిలేటి, రేవల్లి మండల అధ్యక్షుడు కె. విజయ్ తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు

# ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం ప్రకటించాలి

ఆశ వర్కర్లను వెట్టిచాకిరిని చేయించరాదు

సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం

ఆశ వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి విజయలక్ష్మి

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 25.** ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం ప్రకటించాలి అని సోమవారం నాడు జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించారు అనంతరం ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆశ వర్కర్లతో వెట్టిచాకిరి చేయించుకొని కనీస వేతన జీవోను అమలు చేయనటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశ వర్కర్లు సమ్మె చేస్తుంటే సమ్మెల దగ్గరకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం చేస్తాము ఆశ వర్కర్ల సమస్యలు లేకుండా చేస్తామని వాగ్దానాలు చేసినప్పటికీ అధికారంలో వచ్చినప్పటి నుంచి ఇప్పటిదాకా ఏ యొక్క హామీ నెరవేర్చలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నాయకులను ప్రశ్నించారు. ఆశ వర్కర్ల పైన ఏఎన్ఎంలు సుప్రవేజర్లు డాక్టర్ల వేధింపులకు గురవుతున్నామని అన్నారు.అర్హత కలిగినటువంటి ఆశ వర్కర్లను ఏఎన్ఎంలుగా ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు పనిచేయడం లేదని పారితోషకాలు తగ్గించాలని వ్యతిరేక విధానాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. పారితోషకాలు తగ్గించకుండా ఎదవిధిగా గతం చెల్లించినట్లుగా సకాలంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వము పెంచిన పారితోషకాల చెల్లింపు ఫిక్స్ వేతనం 18000 ఇతర సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. 2021 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియాస్ వెంటనే చెల్లించాలన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దీప్లా నాయక్. నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ ఎన్నికల ముందు సమ్మెలో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టో పొందుపరిచిన హామీలను 2024 ఫిబ్రవరి 9న జులై 30 డిసెంబర్ 10న గత ఆరోగ్య శాఖ కమిషనర్ గారు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. గతంలో ఇచ్చిన హామీలను ప్రకారం ఆశలకు ఇన్సూరెన్స్ 50 లక్షలు చెల్లిస్తూ ఉత్తర్వులను వెంటనే జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు గత



సంవత్సరము డిసెంబర్ నెలలో ఇచ్చినటువంటి హామీ ప్రకారం ప్రతి ఆదివారం పండుగ సెలవులు నిర్ణయిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలు చెల్లించి ఇస్తున్న పారితోషకాలలో సగం పెన్షన్ నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆవేదన వ్యక్తం చేశారు. ఆశ వర్కర్లకు ప్రతి సంవత్సరం 20 రోజుల వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలి ఆరు నెలల వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలన్నారు ఆశలకు యూనిఫార్మ్ ప్రభుత్వమే సరఫరా చేసి నాణ్యమైనటువంటి బట్టలను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు పారితోషకం లేని పనులన్నింటినీ రాష్ట్రప్రభుత్వం పరిగణలోకి తీసుకురా పోకూడదన్నారు. ఇప్పటివరకు ఆసుపత్రులు లేని రాష్ట్రంలో జిల్లాలో కొన్ని ఆసుపత్రిలో ఆశలకు రెస్ట్ రూమ్లోనే ఏర్పాటు చేయటం లేదన్నారు తక్షణమే ఇప్పటికే కేటాయించిన ప్రాంతాలలో ఆశ వర్కర్లకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి హెల్త్ అధికారులకు డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల రక్షణ కల్పించి డ్యూటీ చేసే సందర్భాల్లో వెహికల్స్ తో పాటు సిబ్బంది ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తక్షణమే ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించకుంటే. చలో హైదరాబాద్ కార్యక్రమానికి కూడా వెనుకాడమని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు తెలుగు సత్తయ్య సిఐటియు టౌన్ కన్వీనర్ జి రాజ్ కుమార్ ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సాధన. సుగుణ. నాయకురాలు యాదమ్మ. పద్మ .సావిత్రి. లక్ష్మి హైమావతి వెంకటేశ్వరమ్మ. సునీత. సౌజన్య. తదితరులు పాల్గొన్నారు

# కలంస్నేహం ఆధ్వర్యంలో కాలుష్య రహిత మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ..

**దేవరకద్ర ఆగస్టు 25 ప్రజా జ్యోతి** పర్యావరణ పరిరక్షణలో మేము సైతం అంటూ, కలం స్నేహం, సంగీత సాహిత్య సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమాన్ గోపాల్ ఆచార్య ఆధ్వర్యంలో కలంస్నేహం మహబూబ్ నగర్ జిల్లా నిర్వహణలో జిల్లా సంస్థ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు మేకల అనురాధ ప్రసాద్ కాలుష్య రహిత మట్టి గణపతి విగ్రహాలను సోమవారము పంపిణి చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రసాయన రంగుపూతల వినాయక విగ్రహాలు వాడకుండా మట్టి వినాయక విగ్రహాలకు పూజ చేసి కాలుష్య రహిత పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని మట్టి విగ్రహాలను పంపిణీ చేయాలని పిలుపునిచ్చిన కలం స్నేహం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమాన్ గోపాల్ ఆచార్యకి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షురాలు మేకల అనురాధ అలాగే సంస్థ సభ్యులకు వినాయకులను స్వీకరించిన వారు ధన్యవాదాలు తెలిపారు. ఉచిత మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ కార్యక్రమం అనూహ్య రీతిలో దిగ్విజయం అయ్యింది. మట్టి వినాయక విగ్రహాలను స్వీకరించిన వారు విగ్రహ దాతలకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమాన్ గోపాల్ ఆచార్య కి జిల్లా అధ్యక్షురాలు అనురాధ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు మరియు




వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించినందుకు కలంస్నేహం జాతీయ గౌరవ అధ్యక్షురాలు అరుణ కుమారి , జాతీయ ఉపాధ్యక్షురాలు సి హెచ్ హరిప్రియ జాతీయ ప్రధాన కార్యదర్శి గీతాశ్రీ స్వర్గం , జాతీయ కోశాధికారి సావిత్రి రవి దేశాయ్, జాతీయ కన్వీనర్ రాధిక రాజ్ కానుగు హర్షం వ్యక్తం చేసి, మేకల అనురాధ ప్రసాద్ మరియు కమిటీ మెంబర్స్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శాంతారెడ్డి, రావుల వనజ పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ గృహాల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల ఆగస్టు 25(ప్రజా జ్యోతి ప్రతినిధి):**డబుల్ బెడ్ రూమ్ గృహాలకు సంబంధించిన పెండింగ్ పనులన్నిటిని త్వరితగతిన పూర్తి చేసి ,ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.సోమవారం దౌదర్‌పల్లి సమీపంలో ఉన్న రెండు పడక గదుల ఇండ్ల పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సెప్టెంబర్ మొదటి వారంలో గృహాల ప్రారంభోత్సవం చేపట్టనున్నందున, మిగిలి ఉన్న పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.దాదర్ పల్లి వద్ద నిర్మితమైన 715 ఇళ్లలో విద్యుత్ సౌకర్యాలు ,పెయింటింగ్ పనులు మిగిలి ఉన్నందున,వాటిని ఆలస్యం చేయకుండా వేగవంతంగా పూర్తిచేయాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారి నుంచి ఇళ్ల వరకు చేరుకునేలా రహదారి పనులు చేపట్టి పూర్తి చేసి, ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా వాతావరణం కల్పించాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు.ఇళ్ల పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టి, పచ్చదనాన్ని పెంపొందించే చర్యలు చేపట్టి,అక్కడ నివసించే ప్రజలకు ఆరోగ్యకరమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని మున్సిపల్ శాఖకి ఆదేశించారు. అంతకుముందు ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ ,నర్సింగరావు ,గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు,డి.ఈ. కాశీనాథ్, ఈ.ఈ.(పి.ఆర్) దామోదర్,విద్యుత్ శాఖ డి.ఈ. తిరుపతిరావు, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్,తదితర అధికారులు పాల్గొన్నారు.

## గ్రామస్తుల సహకారం మరువలేనిది



**జడ్చర్ల, ఆగస్టు 25, ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేయడం ఎంతో అభినందనీయమని తాటిపర్తి జడ్పీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు సంగీత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తాటిపర్తి గ్రామ బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడైన మిట్ట పర్వతాలు హై స్కూల్ కు తన వంతు సహాయ సహకారాలు నిత్యం అందజేయడం ఎంతో శుభ పరిణామమని అన్నారు. గతంలో హాసన్- చర్లపల్లి కి చెందిన హెచ్.పి.సి.ఎల్ కంపెనీ వారి సహకారంతో విద్యార్థుల త్రాగునీటి సౌకర్యార్థం మినరల్ వాటర్ ప్లాంటును అందజేశారని, ఈరోజు తన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు అందించి పలువురికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సైతం భవిష్యత్తులో తమ గ్రామానికి కానీ, చదువుకున్న పాఠశాలకు గాని తమ వంతు సహాయ సహకారాలు అందించి భావితరాలకు ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాటిపర్తి గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల వెంకటయ్య, ఉపాధ్యాయులు వెంకటకృష్ణ, సురేందర్, రవికాంత్, రాధా, చంద్ర రేఖ, సుమన జ్యోతి, శివ లీల, మాజీ వార్డు సభ్యులు వంగూరు పెద్ద యాదయ్య, ఈట ఆంజనేయులు, కే తిరుపతయ్య, వి వెంకటేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ డి శివ, పెద్ద రాజు, మిట్ట రాజు, పి. శివ తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే


**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో రూ. 26.60 లక్షలతో చేపట్టే గ్రౌండ్ లెవలింగ్ /అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణ పనులకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి శంకుస్థాపన చేశారు. నిర్మాణ పనులకు సంబంధించిన నిధులను యూనియన్ బ్యాంక్ వారి సౌజన్యంతో సిఎస్ఆర్ ఫండ్స్ నుంచి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి మాట్లాడుతూ..నారాయణపేట క్రీడలకు, క్రీడాకారులకు నిలయమని, ఈ ప్రాంతానికి చెందిన ఎంతో మంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో తమ క్రీడా ప్రతిభను చాటారని తెలిపారు. క్రీడల శాఖ మంత్రిగా మన జిల్లాకు చెందిన డాక్టర్ వాకిటి శ్రీహరి ఉన్నారని, రాబోయే రోజుల్లో క్రీడలకు మహర్దశ వస్తుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్. లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి, ఆర్టీఏ మెంబర్ పోషల్ రాజేష్, పీఆర్ ఈ.ఈ హీర్యానాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్, డి వై ఎస్ ఓ వెంకటేష్, పిడి సాయినాథ్ బాలరాజ్ అక్తర్ పాషా,దత్తు రావు, కాంగ్రెస్ పార్టీ నగర ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



**ఖో ఖో ఆడిన ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో సోమవారం అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణ పనుల శంకుస్థాపన కు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి మైదానంలో పాఠశాల విద్యార్థినులతో కలిసి ఆటవిడుపు గా సరదాగా కాసేపు ఖో – ఖో ఆట ఆడి విద్యార్థినిలలో ప్రోత్సాహాన్ని నింపారు. ఆట లో క్రీడా స్ఫూర్తిని చాటిన ఎమ్మెల్యే చివరి వరకు అవుట్ కాకపోవడం గమనార్హం.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి




-ఏబీవీపీ కార్యవర్గ సభ్యుడు బంగారు బాబు

**నాగర్ కర్నూల్ (టౌన్ ): 25 ఆగస్ట్ ప్రజా జ్యోతి** రాష్ట్రంలో నెలకొని ఉన్న విద్యారంగ సమస్యలను చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మౌని బంగారు బాబు డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎబివిపి ముఖ్య కార్యకర్తల సమావేశంలోఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా ప్రభుత్వం పట్టించు కోవడం లేదని ,విద్యార్థులకు వరంగా ఉండే ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారని అన్నారు.ప్రైవేటు,ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తూ కళాశాల లు వ్యాపార కేంద్రాలుగా మారాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని డిగ్రీ తర్వాత పై చదువులకు వెళ్లాలంటే సర్టిఫికెట్స్ అవసరం ఉన్నా కళాశాలలు మాత్రం సర్టిఫికెట్స్ ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో విద్యారంగంలో సమూల మార్పులు తీసుకోస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యారంగం గురించి పట్టించుకోవడం లేదని,ఎన్నికల సమయంలో విద్యార్థులు గుర్తుకు వస్తారని గురుకులాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అవుతున్నా పట్టించుకోకుండా రోజులు గడుపుతున్నారని, హాస్టళ్లకు పక్కా భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నా పట్టింపు లేనట్లుగా వ్యవహరిస్తున్నారని,రాష్ట్రంలోని పాఠశాలల నుంచి కళాశాలల వరకు విద్యారంగంలో ఎన్నో సమస్యలు వున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా విద్యాశాఖ మంత్రిగా వుండి కూడా విద్యారంగంలోని సమస్యలను గాలికొదిలేశారని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైన విద్యా రంగంలోఉన్న సమస్యలు పరిష్కరించాలని,లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామన్నారు కార్యక్రమం లో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్ కుమార్,ఖేలో భారత్ కన్వీనర్ రమేష్,ప్రెసిడెంట్ శివ, మున్నా, వెంకటరెడ్డి, బాలకృష్ణ, నిశాంత్ ప్రసాద్ ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్**

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఆగస్టు25:**ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 పిర్యాదులు రావడం జరిగింది అవి:1- ఎస్సీ ఎస్టీ 1-పోక్సో కేసు సంబంచినది, 1- డబ్బులకు సంబంధించినది పిర్యాదు,1- హెరాస్మెంట్, 4-భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు,2- ఫ్యామిలీ గొడవలకు సంబంధించిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై మొదటగా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని అనంతరం క్షేత్ర స్థాయిలో బాధితుల గ్రామాలకు వెళ్లి విచారించి తదుపరి చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పి గారు తెలిపారు. భూతగాధలకు సంబంధించిన ఫిర్యాదులను రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసులను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు.ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి తెలిపారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులపై పా రదర్శకంగా విచారణ జపించండి..

ఐజిపి ఐపీఎస్ అధికారిని కోరిన మాజీ మంత్రులు ఎమ్మెల్యే..

**దేవరకద్ర ఆగస్టు 25 ప్రజా జ్యోతి** దేవరకద్రలో బి ఆర్ఎస్ నాయకులపై అక్రమంగా కేసులు పెట్టి ఎస్సీ ఎస్టీ కేసులపై పారదర్శకంగా విచారణ జరిపించాలని మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్ లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర రెడ్డి తెలంగాణ మల్టీ జోన్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఐ జి పి తాప్సిర్ ఇక్బాల్ ఐపీఎస్ అధికారిని కోరారు. తెలంగాణ మల్టీ జోన్- ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఇజీపీ తఫ్సీర్ ఇక్బాల్ ఐపీస్ ని సోమవారం మర్యాదపూర్వకంగా మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి,శ్రీనివాస్ గౌడ్ దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కలిశారు. దేవరకద్ర మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి పై పెట్టిన అక్రమ కేసుకు సంబంధించి తెలంగాణ పోలీసు శాఖ నిష్పక్షపాతంగా వ్యవహరించి పూర్తి విచారణ జరిపించాలని కోరడం జరిగింది. గత 20 నెలల కాలంలో దేవరకద్ర నియోజకవర్గంలో బిఆర్ఎస్ శ్రేణులపై కక్ష్యపూరితంగా పెట్టిన అక్రమ కేసులు,అరెస్టులకు సంబంధించి పూర్తి విచారణ జరిపించాలని వారు కోరారు. సోషల్ మీడియా లో పోస్టులు పెట్టిన కార్యకర్తలకు పోలీసు అధికారులు వారికి కాల్ చేసి బెదిరించడం, స్టేషన్ లకు పిలిపించుకుని గంటల తరబడి నిల్చోబెట్టడం, అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని ఐజీ దృష్టికి వారు తీసుకెళ్లారు. మహబూబ్ నగర్ జిల్లాలో గత 20 నెలల కాలంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై నమోదు అయిన అక్రమ కేసులు,ఎస్సి,ఎస్టీ కేసులపై పారదర్శకంగా పూర్తి విచారన జరిపించాలని వారు కోరారు. ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఇజీపీ తఫ్సీర్ ఇక్బాల్ ఐపీస్ సానుకూలంగా స్పందిస్తూ. 20 నెలల కాలంలో నమోదు అయిన కేసుల వివరాలు తెలుసుకొని పూర్తి విచారణ జరిపిస్తామని వారికి తెలిపారు.

# అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణకు రెస్క్యూ బోట్లు కీలకం

-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
-ప్రజల రక్షణ కోసమే రెస్క్యూ బోట్ ఏర్పాటు
-ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**నాగర్ కర్నూల్ : (టౌన్) ఆగస్ట్ 25 ప్రజా జ్యోతి** అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణకు,గల్లంతైన వారిని వెతికేందుకు రేస్క్యూ బొట్లు కీలకమని, వరదలు,విపత్తుల సమయంలో రెస్క్యూ బోట్ల సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.సోమవారం నాగర్ కర్నూల్ పట్టణ పరిధిలోని కేసరి సముద్రం చెరువులో ప్రమాద నివారణ చర్యలపై ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రిస్క్యూ బోటును జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెస్క్యూ బోట్లు కేవలం ప్రాణాలను కాపాడటమే కాకుండా,విపత్తుల సమయంలో ప్రజలకు భరోసాను కూడా కల్పిస్తాయని,రెస్క్యూ బోట్ అనేది నీటిలో ప్రమాదాలు జరిగినప్పుడు సహాయం చేయడానికి ఉపయోగపడే ముఖ్యమైన సాధనమని భారీ వర్షాల సమయంలో గల్లంతైన వారిని వెతకడం నదులు, చెరువులు, భారీ వర్షాల సమయంలో గల్లంతైన వారిని కనుగొనడానికి రేస్క్యూ బొట్లు ఎంతగానో సహాయపడతాయిని అన్నారు.అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రమాదంలో ఉన్నవారిని రక్షించడం,వరదలు, పడవ ప్రమాదాలు,ఇతర విపత్తుల సమయంలో రెస్క్యూ బోట్లు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఉపయోగ పడతాయని ,రేస్క్యూ బోట్లలో ప్రథమ చికిత్స కొరకు వైద్య పరికరాలు అందుబాటులో ఉంటాయని,రెస్క్యూ బోట్లలో సామాగ్రి, ఆహారం ,మందులు ఇతర అత్యవసర సామాగ్రిని వరద ప్రభావిత ప్రాంతాలకు, చేరుకోలేని ప్రదేశాలకు తరలించేందుకు ఉపయోగపడుతూ వేగవంతమైన సహాయం అందించడంలో,నీటిలో ప్రమాదాలు జరిగినప్పుడు వేగంగా సంఘటన స్థలానికి చేరుకొని ప్రాణాలను కాపాడటానికి సహాయపడతాయని అన్నారు.జిల్లా ప్రజలకు ఆపద సమయంలో వినియోగించుకునేందుకు కేసరి సముద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బోటును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వివరించారు.

# కాంగ్రెస్ నాయకులు అనాలోచిత ఆలోచనలు మానుకోవాలి

- నల్లచెరువుకి రెండు వైపుల మెయిన్ గేట్ల నిర్మాణం వద్దు
- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన భారాస జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్



**వనపర్తి టౌన్, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** వనపర్తి పురపాలక అధికారులు నల్ల చెరువు కట్టపై వాహనాలకు సులువుగా రాకపోకలు జరగకుండా రెండు వైపుల రోడ్డుకు అడ్డంగా గేట్ల నిర్మాణం చెయ్యడానికి టెండర్లను పిలిచి, అట్టి పనిని వారు ప్రారంభించారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటీ శ్రీధర్ అన్నారు. నల్లచెరువు కట్టపై మెయిన్ గేట్లు లేకుంటేనే ట్యాంక్ బండ్ ఎంతో శోభాయమానంగా ఉంటుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటీ శ్రీధర్ ఆరోపిస్తూ సోమవారం ప్రజా వాణిలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్ల చెరువు ట్యాంక్ బండ్ కట్టను వెడల్పు చేసి, సుందరీకరణ చేసి, భారీ వాహనాలు వెళ్ళడానికి సిసి డబల్ రోడ్డును మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాయంలో వేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో వనపర్తి పట్టణంలోని భారి ట్రాఫిక్ రద్దీ రిత్యా గోపాల్పేట్ – ఘణపురం వెళ్ళే రోడ్డుకు బైపాస్లో వెళ్ళడానికి చెరువు కట్ట రోడ్డును డిజైన్ చేసి గత ప్రభుత్వం హాయంలో ఏర్పాటు చేశారన్నారు. కాని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారులు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి రోడ్డుపై భారి వాహనాలు వెళ్ళరాదంటూ నల్ల చెరువు 'ట్యాంకుబండ్ రోడ్డుకు అడ్డంగా గేట్లు ఏర్పాటు చేయడానికి టెండర్లు పిలిచి మరమత్తుకు భూమి పూజ చేశారని అన్నారు. వనపర్తి పట్టణంలో నల్ల చెరువుపై దారికి అడ్డంగా నిర్మించతలపెట్టిన గేట్ల నిర్మాణం జరగకుండా చూసి, అట్టి చర్యలను రద్దు చేసి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు పట్టణ బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు నాగన్న యాదవ్, కంచె రవి, ఉంగ్లం తిరుమల్, హేమంత్ ముదిరాజ్, అవిశెట్టి భాగ్యరాజ్, జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము, జానంపేట శీను, తోట శీను, లక్ష్మన్ గౌడ్ పాల్గొన్నారు.

## డీజే లు పెడితే చట్ట పరంగా చర్యలు తీసుకుంటాం

సీఐ నాగార్జున



**కల్వకుర్తి,ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** వినాయక చవితి పండగ సందర్భంగా వినాయక మండపాల వద్ద డీజే లు పెట్టడం, డీజే లు పెట్టి ఊరేగింపులు నిర్వహించడం వాటికి అనుమతి లేదని ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి హెచ్చరించారు. సోమవారం కల్వకుర్తి మండల పరిధిలోని డీజే యజమానులు, ఆపరేటర్లతో కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో సమావేశం నిర్వహించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం వారిని స్థానిక తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు.

## మట్టి గణపతిని పూజించండి పర్యావరణాన్ని కాపాడండి

మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్




**కల్వకుర్తి, ఆగస్టు 25 ( ప్రజా జ్యోతి ) :** మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ అన్నారు. ఈనెల 27న జరుపుకునే వినాయక చవితి పర్వదినం సందర్భంగా సోమవారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మట్టి గణపతులను పూజించాలని సూచించారు. మత సామరస్యంగా ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ కలిసిమెలిసి ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్, మున్సిపాలిటీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో పర్యటించిన టాస్క్ బృందం

స్కిల్ సెంటర్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన



**కల్వకుర్తి,ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తిలో పట్టణ కేంద్రంలో టాస్క్(తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న నూతన స్కిల్ సెంటర్ నిర్మాణం కోసం టాస్క్ బృందం సోమవారం కల్వకుర్తిలో పర్యటించింది. టాస్క్ సిఇఓ శ్రీకాంత్ సిన్హా, సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థల పరిశీలన చేశారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లురవి, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో స్కిల్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేసినట్లు చెప్పారు. ఈ స్కిల్ సెంటర్ ద్వారా స్థానిక యువతకు కంప్యూటర్ శిక్షణ, టెక్నికల్ కోర్సులు, పరిశ్రమలకు సంబంధించిన ప్రత్యేక నైపుణ్య శిక్షణ ఇచ్చి, స్వయం ఉపాధి అవకాశాలకు అందించేందుకు, ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ సెంటర్ ఏర్పాటు చేయనుందని అన్నారు..ముఖ్యంగా కంపెనీల అవసరాలు తెలుసుకొని విద్యార్థులను శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, నియోజక వర్గ గ్రామీణ ప్రాంతాల యువతకు మంచి అవకాశాలు కల్పించడమే కల్వకుర్తి లో ఏర్పాటు చేయబోయే స్కిల్ సెంటర్ యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. టాస్క్ రీజినల్ హెడ్ సవీన్ రెడ్డి, 15వ వార్డు మాజీ కౌన్సిలర్ షానావాజ్ ఖాన్ రజియా బేగం, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి, రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, గణేష్, శ్రీపతి, శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# డెంగ్యూ,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

దోమల ద్వారా నే డెంగ్యు, మలేరియా, విష జ్వరాలు వ్యాప్తి

ప్రజలు ఇంటి పరిసరాలు, వ్యక్తిగత

పరిశుభ్రత పాటించాలి

ఇంటి పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా జాగ్రత్త లు తీసుకోవాలి :

కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్ నగర్ ఆగస్టు 25 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత ద్వారా వ్యాధులు రాకుండా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రజా వాణి అనంతరం సీజనల్ వ్యాధులు వ్యాప్తి, ముందస్తు జాగ్రత్త చర్యలపై సమీక్షించారు పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖలు వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో పారిశుధ్య చర్యలు, ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కువగా డెంగ్యూ కేసులు నమోదు కాకుండా ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఇండ్లల్లో నీరు నిల్వ ఉండడం వలన దోమలు లార్వా వృద్ధి చెంది దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా, మెదడు వాపు, చికెన్ గున్యా వ్యాప్తి చెందుతున్నట్లు తెలిపారు. ఇంటి చుట్టూ ఫ్రెష్ వాటర్ నిల్వ ఉండటం వలన దోమలు లార్వా వృద్ధి చెంది ఈ దోమల కాటు ద్వారా డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాపిస్తుందని అన్నారు.పగటి పూట దోమ కాటు ద్వారా డెంగ్యూ వ్యాపిస్తుందని అన్నారు. దోమలు పెరగకుండా క్రింది సూచనలు పాటించి వ్యాధులకు దూరంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ ఇంటిలో పక్షులు నీరు తాగేందుకు వాడే నీటి తొట్లు,బకెట్ లు, సాసర్లు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, వాటర్ కూలర్ లు ఫ్లోర్ టైల్స్ లో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండడం వలన దోమలు పెరగడానికి అవకాశం ఉందని అన్నారు. నీరు నిల్వ లేకుండా చూడాలని అన్నారు. చెత్త డబ్బాలు కూడా ఖాళీ చేసి శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఇంటిలోకిఎటువంటి చిన్న స్పేస్ ఉన్నా దోమలు ప్రవేశిస్తాయని, ఇంటి తలుపులు, కిటికీలు సాయంత్రం మూసి ఉంచాలని, దోమ తెరలు వాడాలని, మెష్ డోర్ లు తలుపులు,కిటికీలకు బిగించుకోవాలని సూచించారు. దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలు, బోద కాలు వ్యాపిస్తాయని అన్నారు. దోమల కాటు గురి కాకుండా ఫుల్ స్లీవ్ షర్ట్ ధరించడం, బాడీకి ఒడో మాస్ క్రీం రాయడం, హిట్ స్ప్రే చేయడం,దోమల నివారణ లిక్విడ్ వాడడం చేయాలని అన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, పరిసరాలు, నీరు నిల్వ లేకుండా చూడాలని అన్నారు. నీరు నిల్వ వలన నీటిలో దోమలు గుడ్లు పెట్టే లార్వా, దోమలు పెరిగేందుకు వారం రోజులు పడుతుందని అన్నారు. అందుకే దోమలు నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె.కృష్ణ, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా.శశి కాంత్ తదితరులు పాల్గొన్నారు

# మీ సేవ కేంద్రాల్లో అధిక వసూళ్లు చేస్తే కఠిన చర్యలు

-56 మీ సేవ కేంద్రాలపై చర్యలు

-అదనపు కలెక్టర్ పి.అమరేందర్



**నాగర్ కర్నూల్ :25 ఆగస్ట్ ప్రజా జ్యోతి** జిల్లాలో జిల్లా ఏర్పడ్డప్పటినుండి ఇప్పటివరకు అధిక వసూళ్లకు పాల్పడుతున్నట్లు నిర్ధారణ అయిన 56 మీ సేవ కేంద్రాలపై చర్యలు తీసుకున్నట్లు అదనపు కలెక్టర్ పి.అమరేందర్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని 128 మీ సేవ కేంద్రాల నిర్వాహకులతో అదనపు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శకంగా పని చేయాల్సిన మీసేవ కేంద్రాలు నిబంధనలు అతిక్రమించి రైతులు,ప్రజలు,విద్యార్థుల నుంచి అధికంగా వసూళ్లకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా ఆవిర్భవించినప్పటి నుండి నేట వరకు నిబంధనలకు విరుద్ధంగా 56 మీసేవ కేంద్రాల నిర్వాహకులు అధిక వసూళ్లకు పాల్పడుతున్నట్లు నిర్ధారణ అయ్యిందని పేర్కొ న్నారు.కొన్ని కేంద్రాలు తప్పుడు ధ్రువ పత్రాలను సమర్పించి అధికవ సూళ్లకు పాల్పడుతున్నట్లు తమ వద్ద సమాచారం ఉందని మీసేవ కేంద్రాలు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లాలో 26 ఆధార్ కేంద్రాలు ఉన్నాయని,మరిన్ని కేంద్రాలు నెలకొల్పేందుకు మీసేవల నుండి దరఖాస్తుల కోరుతున్నట్లు తెలిపారు.తప్పుడు ధ్రువపత్రాలు జారీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఈ సమావేశంలో జిల్లా ఈ-డిస్టిక్ మేనేజరు నరేష్, మీసేవ నిర్వాహకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ప్రజావాణికి 13 ఫిర్యాదులు




**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 25 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 13 ఫిర్యాదులు వచ్చాయాని పి.ఆర్.ఓ కార్యాలయం అధికారులు తెలిపారు. జిల్లాలోని పలుప్రాంతాల నుండి 13 మంది ఫిర్యాదు దారులు వచ్చారని ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.భూ తాగదాలకు 5, భార్య భర్తల తాగాదాలు 2,ఇతర ఫిర్యాదులు 2 వచ్చాయని అధికారులు తెలిపారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

## కార్యకర్తల ఆశీస్సులతో ముందుకు సాగుతా...

జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**కల్వకుర్తి,ఆగస్టు25 (ప్రజా జ్యోతి ):** కార్యకర్తల ఆశీస్సులతో ముందుకు సాగుతానని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తెలిపారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొని కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ కార్యకర్తల అభిమానాలు ఆశీస్సులతో తాను ముందుకు సాగుతానని తెలిపారు.తన రాజకీయ జీవితంలో అనునిత్యం కార్యకర్తలకు అండగా ఉన్నానని ప్రజల సంక్షేమ ధ్యేయంగా పనిచేశానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు రాచోటి శ్రీశైలం,ఎడ్మ సత్యం,మాజీ వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్లు బాలయ్య,సింగం విజయ్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు సూర్యప్రకాష్ రావు,సైదులుగౌడ్,టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బావండ్ల మధు,నాయకులు సాధిక్,వహీద్,తాహేర్అలీ, శ్రీధర్,ముత్యాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకోని చదువుకోవాలి...

అవోపా రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్....

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ...



**కల్వకుర్తి, ఆగస్టు25 ( ప్రజా జ్యోతి ):**విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకోని చక్కగా చదువుకోవాలని అవోపా రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్ అన్నారు.సోమవారం అవోపా కల్వకుర్తి ఆధ్వర్యంలో కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామ ఉన్నత పాఠశాలతో పాటు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అవోపా రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్ 170మంది విద్యార్థులకు స్కూల్ బాగ్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థితిలో ఉండాలంటే విద్య చాలా అవసరమని లక్ష్య సాధన దిశగా ప్రతి విద్యార్థి అడుగులు వేయాలని అన్నారు.పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి, తల్లిదండ్రులకు,విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో అవోపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరబొమ్ము రమేష్, కల్వకుర్తి అధ్యక్షుడు పాపిశెట్టి సతీష్ గుప్తా, ప్రధానకార్యదర్శి యాద శోభన్ బాబు ,ఆర్థిక కార్యదర్శి బిల్లకంటి వెంకటేశ్వర్లు, సీనియర్ సభ్యులు స్తంభాద్రి నర్సింహులుగుప్తా, పాలుట్ల జంగయ్య, వాడకట్టు మధుసూదన్,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జహంగీర్, కల్వ శ్రీను, ఉపాధ్యాయునిలు ప్రసన్న, రజిత, తిరుపతమ్మ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా పింఛన్లకు కొత్త విధానం

-పోస్ట్ ఆఫీసుల ద్వారా పింఛన్ల పంపిణీ

-ముఖ చిత్రంతోనే పింఛన్ల చెల్లింపు

-పింఛన్ల ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 25ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో చేయూత పింఛన్లకు సంబందించిన చరవాణులను, వేలిముద్ర యంత్రాన్ని,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,గ్రామీణ తపాలా సిబ్బందికి అందజేశారు. చేయూత సామాజిక పింఛన్లలో అక్రమాలు చోటు చేసుకోకుండా ప్రభుత్వం ఫేస్ రికగనేషన్ (ముఖ గుర్తింపు)తో పింఛన్లు పంపిణికి కొత్త సాఫ్ట్వేర్ తో కొత్తగా మొబైల్ ఫోన్లు అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపినారు.చేయూత పింఛన్ల పంపిణీని పారదర్శకంగా నిర్వహించాలని వేలిముద్రల ద్వారా పింఛన్ల అందజేస్తున్న క్రమంలో పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఈ ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో పోస్ట్ ఆఫీసుల ద్వారా ముఖ గుర్తింపు ద్వారా ఆసరా పింఛన్ల పంపిణీకి సమర్ధవంతంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.జిల్లా లో మొత్తం 158 మంది తపాలా సిబ్బందిని ఎంపిక చేయడం జరిగిందని, వీరికి మొబైల్ ఫోన్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు అందించే ఆసరా పెన్షన్లకు సంబందించి మొబైల్ ఫోన్ సౌకర్యవంతంగా,మొబైల్ ఫోన్ తో పెన్షన్ దారుల యొక్క ముఖ చిత్రాన్ని ఫోటో ద్వారా పెన్షన్ అందించేందుకు పారదర్శకంగా సౌకర్యంగా ఉంటుందని,సామాజిక చేయూత పింఛన్లలో అక్రమాలను అరికట్టేలా క్షేత్రస్థాయిలో అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిఆర్డిఏ పిడి చిన్న ఓబులేషు,శ్రీనివాసులు,విజయ్ కుమార్,తపాలా సిబ్బంది మహ్మద్ ఖాన్,నజీర్, ఏపీ ఆన్లైన్ ప్రతినిధులు ప్రభాకర్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులతో ప్రకృతికి రక్షణ



-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్:25 ఆగస్ట్ ప్రజా జ్యోతి** వినాయక చవితి పండుగ మన సంస్కృతిలో అత్యంత ఆనందదాయకమైన పండుగ అని,ఇది సంవత్సరం కోట్లాది మంది భక్తులను ఒకచోట చేర్చుతుందని,ఈ పండుగ భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలంటే ఇప్పటి నుంచే మార్పు అవసరమని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి, బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కు మట్టి గణపతులను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మట్టి గణపతులను మాత్రమే పూజించి పర్యావరణ హితమైన పద్ధతుల్లో ఉత్సవాలను జరుపుకుందామని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.గణేశ్ చతుర్థి వేడుకలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణక ప్రాధాన్యం ఇస్తూ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను కాలుష్య నియంత్రణ మండలి ఉచితంగా అందజేస్తోందని తెలిపారు. ఈ మట్టి విగ్రహాలు సహజసిద్ధంగా కరిగిపోతాయి కాబట్టి జలవనరులకు ఎటువంటి హానీఉండదని అదే సమయంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (%ాశీా%) తో తయారు చేసిన విగ్రహాలు,వాటిపై ఉపయోగించే రసాయనిక రంగులు నీటిలో కరుగుతూ నదులు, చెరువులు,కాలువలవంటి నీటి వనరులను కలుషితం చేసే ప్రమాదం ఉందని,దీనివల్ల నీటి జీవవైవిధ్యం నాశనమయ్యే అవకాశం ఉందని, అలాగే మనుషుల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావాలు పడతాయని వివరించారు.మట్టి విగ్రహాలను ప్రతిష్టించడం వల్ల పర్యావరణ సమతుల్యత కాపాడబడటమే కాకుండా భవిష్యత్ తరాలకు పరిశు భ్రమైన జీవన వాతావరణాన్ని అందించే అవకాశం ఉంటుందని ఈ పండుగను ఆధ్యాత్మికత,భక్తి, ఆనందంతో పాటు పర్యావరణహితం గానూ మార్చుకుందా మని పిలుపునిచ్చారు.గణపతులను ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని మాత్రమే పూజించాలని తెలిపారు.కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్ దివ్య, బీసీ సంక్షేమ శాఖ సహాయ అధికారి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

ఎల్ఐసి రిటైర్డ్ డివిజన్ మేనేజర్ మోహన్ రావు

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ



**కల్వకుర్తి, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎల్ఐసి రిటైర్మెంట్ డివిజన్ మేనేజర్ కొవ్వూరి మోహన్ రావు అన్నారు. సోమవారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చిరంజీవి అధ్యక్షతన క్రీడాకారులకు 25వేల రూపాయలతో 50 జతలు క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ శంకర్ నాయక్, రిటైర్డ్ ఎల్ఐసి డివిజన్ మేనేజర్ కొవ్వూరి మోహన్ రావు, పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మేము అండగా ఉంటామని వారు తెలిపారు. క్రీడల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి దేశ రాష్ట్రస్థాయిలో మార్చాల గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మార్చాల గ్రామం పాఠశాలకు అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తానని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కడల మల్లేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు, రిటైర్డ్ హెచ్ఎం వివేకానంద,వ్యాయామం ఉపాధ్యాయులు యాదయ్య గౌడ్, యువజన నాయకులు తాండ్ర తిరుపతయ్య, నిజాముద్దీన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన నర్వ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

కాషాయపు కండువాల తో పార్టీలోనికి ఆహ్వానించిన ఎంపీ డీకే అరుణమ్మ



**నర్వ ఆగస్టు25(ప్రజాజ్యోతి).** మహబూబ్నగర్ ఎంపీ - డీకే అరుణమ్మ ధ్వర్యంలో బిజెపి లో చేరిన నర్వ మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు సోమవారం ముక్తల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్ల లక్ష్మీకాంతరెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు అజిత సింహారెడ్డి గార్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిజెపి సమావేశ ములో చేరికలు జరిగాయి, కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల నుండి బిజెపిలో చేరిన వారిలో నీరజ్ అడ్వకేట్, అండ్ ఎక్స్ ఎంపిటిసి ఉండే కోడు, లక్ష్మణ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా సోషల్ మీడియా కన్వీనర్, సందే ఆంజనేయులు నర్వ గ్రామం మాజీ సర్పంచ్, రాజేంద్ర కుమార్ రిటైర్డ్ టీచర్, మహేష్ కుమార్ గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్, చాకలి బుజ్జన్న నర్వ మండల కేంద్రానికి చెందిన, గుర్లపల్లి వెంకటేష్ పెద్ద రాములు నక్కకురుమన్న తో పాటు పలువురు ఉన్నారు, ముందే కోడు గ్రామానికి చెందిన మరో 30 మంది కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల కార్యకర్తలు ఉన్నారు, అని వారు ఒక ప్రకటన లో తెలిపారు